క్లుప్తంగా

హనుమాన్ చాలీసా పారాయణం

పెబ్బేరు రూరల్: విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో శనివారం వనపర్తి మండలంలోని చిట్యాల ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. బజరంగ్‌దళ్ జిల్లా గోరక్షక్ నీలం ప్రశాంత్‌యాదవ్ అధ్యక్షతన చర్చ జరిగింది. చర్చలో భాగంగా దేశంలో హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులు, లవ్ జిహాద్‌పై విశ్లేషించారు. యువత దేశం కోసం, ధర్మ రక్షణ కోసం ముందుకు రావాలని కోరారు.

రూ.50 వేల విరాళం



ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించే దసరా ఉత్సవాలకు వనపర్తి నియోజక వర్గం బీఆర్ఎస్ సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి రూ.50 వేల విరాళం పంపారు. నగదును శనివారం సర్పంచ్ వెంకటరమణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ వారు ప్రమోద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విధుల్లో అలసత్వం తగదు

వీపనగండ్ల: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశావర్కర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్య సేవల గూర్చి ప్రజలకు వివరించాలని సూచించారు. సమీక్ష అనంతరం ఆశాలు, వైద్య సిబ్బంది బతుకమ్మ సంబరాలను జరుపుకొన్నారు.

నిబంధనల అమల్లో నిర్లక్ష్యం



పాన్‌గల్: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా.. పాన్‌గల్ మండలంలో నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు. కేతేపల్లిలోని ప్రధాన రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో తెలుగుదేశం, బీజేపీల అభ్యర్థులకు సంబంధించి గోడలపై ఉన్న రాతలు, స్టిక్కర్లు తొలగించలేదు. అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, గోడలపై ఉన్న రాతలను తొలగించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చినా.. శనివారం వరకు వాటిని తొలగించడంలో మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు.

పోలింగ్‌బూత్‌ల్లో వసతుల ఏర్పాటు

ఆత్మకూర్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మౌలిక వసతులను కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక ఉర్దూమీడియం పాఠశాలలోని పోలింగ్‌బూత్‌ను ఎంఈఓ భాస్కర్‌సింగ్‌తో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీ కార్మికులతో పోలింగ్‌బూత్‌లో విద్యుదీకరణ, పారిశుధ్య పనులు, తాగునీటి వసతి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆత్మకూర్‌లోని 11 పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికల కమీషన్, కలెక్టర్, రిటర్నింగ్ అధికారుల ఆదేశాలను అనుసరించి ముందుకెళ్తున్నామన్నారు.

బీఆర్ఎస్‌లో రావుల చేరిక సిగ్గుచేటు : కాంగ్రెస్



వనపర్తిటౌన్: నియోజకవర్గంలో పార్టీలకతీతంగా చిన్నారెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డికి నిజాయితీపరులనే పేరుందని.. అలాంటి పేరున్న రావుల అవినీతికూపంలో కూరుకుపోయిన బీఆర్ఎస్‌లో చేరి వనపర్తి, తెలంగాణ అభివృద్ధికి చేరానని చెప్పడం సిగ్గుచేటని డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం మాజీ మంత్రి చిన్నారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రావుల ఎంతకు అమ్ముడుపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు ఉంటే అప్పటి నుంచి రావుల బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్నారని ఆరోపించారు. తన అనుచరులను అధికార పార్టీ నేతలు జైలుపాలు చేసినా పట్టించుకోలేదని.. 9 ఏళ్లలో ఏనాడు ప్రజా సమస్యలపై నోరు విప్పలేదని దుయ్యబట్టారు. ఆరు నెలలుగా కాంగ్రెస్‌పార్టీ ప్రజల్లోనే ఉందని.. అభ్యర్థిని ప్రకటించిన వెంటనే ప్రచారం ముమ్మరం చేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాగరాజుగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు యాదయ్య, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు కదిరె రాములు, నాయకులు గణేష్‌గౌడ్, పెంటన్న, ప్రవీణ్ కుమార్‌రెడ్డి, జానకిరాములు, పర్వతాలు, అయూబ్‌ఖాన్, నారాయణ, రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్మాతా.. కరుణించు తల్లీ



అమరచింత కాళికాలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ఆత్మకూర్: దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, నీలకంఠేశ్వరస్వామి ఆలయం, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో అమ్మవారు లలితాత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. ఆలయంలో సహస్రకుంకుమార్చన, హోమం, పల్లకీసేవ, మహామంగళహారతి, ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం నిర్వహించారు. పూజల్లో వెంకటస్వామి, రమేష్‌శెట్టి, గోపి, యాదగిరి, దోమశ్రీను, బాలకృష్ణ, కిరణ్‌కుమార్, రామకృష్ణ, నీలేష్, సత్యం, పరమేష్. ఉదయ్, కల్వ రాజు, విజయ్‌కుమార్, సూరంపల్లి నవీన్, ఎంపీపీ బంగారు శ్రీను, గాడికృష్ణమూర్తి, గాడి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని ఆయా మండపాల్లో కొలువైన దుర్గామాత విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాళీకామాత ఆలయం, విఘ్నేశ్వర భవానీనగర్‌లో అమ్మవారు సరస్వతీదేవీగా భక్తులకు దర్శన మిచ్చారు.

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లి కన్యాకపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. పూజల్లో వీరన్నశెట్టి, రాంబాబుశెట్టి, నవీన్‌శెట్టి, శ్రీనివాసులుశెట్టి, మురళీశెట్టి, మాణిక్యంశెట్టి, చంద్రమౌళాలి పాల్గొన్నారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుర్వగేరి శివాలయం వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దగ్గర ఉదయం, సాయంత్రం అభిషేకం, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలను నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాగితాల మధు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని చిట్యాలలో ప్రతిష్ఠించిన అమ్మవారిని శనివారం బజరంగ్‌దళ్ రాష్ట్ర సహ సంయోజక్ కస్నెబోయిన వెంకట్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క విశిష్టత, హిందూ దేవుళ్ల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మద్దా శివకృష్ణ, నీలం ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో..



ఖిల్లాఘనపురంలో..



చిట్యాలలో..

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నాగవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



రాయిణిపేటలో..

కొత్తకోట రూరల్: రాష్ట్రాభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఆకుల శ్రీను అన్నారు. శనివారం మండలంలోని రాయిణిపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని, పల్లెప్రకృతి వనాలు, నూతన పంచాయతీ భవన నిర్మాణాలు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, వైకుంఠధామాలు, తడి, పొడి చెత్త షెడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి జరిగాయంటే సీఎం కేసీఆర్ పుణ్యమేనని, గ్రామాల్లో లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని, అదేవిధంగా దేవరకద్ర ఎమ్మెల్యేగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పాండురంగయ్య, సంపత్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, శంకర్‌యాదవ్, రాజు, విష్ణు, మోహన్‌రెడ్డి, చిన్నరాముడు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: ఉమ్మడి మండలంలోని వెంకటాపురం, కొత్తసూగూరులో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

నాగవరంలో..

వనపర్తి మండలంలోని నాగవరంలో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి నిరంజన్‌రెడ్డి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

పాన్‌గల్: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాముయాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. సమావేశానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

రైతులను ఆదుకోవాలి

పెబ్బేరు రూరల్: జూరాల ఎడమ కాల్వ మహాత్మాగాంధీ డీ–8 కాల్వల కింద చివరి ఆయకట్టు పంటపొలాలకు నీరందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ఓ ప్రకటనలో కోరారు. పెబ్బేరు, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో రైతులు వరి, మిర్చి, ఉల్లి, వేరుశనగ, మినుముల పంటలు సాగు చేశారని, చివరి ఆయకట్టుకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోపాల్‌పేట, పాన్‌గల్ మండలాల రైతులు వరి, వేరుశనగ పంటలు వేశారని వారం రోజులుగా చివరి ఆయకట్టుకు నీరురావడం లేదన్నారు. శాగాపురం, మాధరావుపల్లి శివారులో సాగు చేసే పంటలకు ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంటలు చేతికి వచ్చే దశలో సాగునీరు సరిగా రావట్లేదని, డీ–8 కాల్వకు 35 కిలోమీటర్లు లైనింగ్, స్ట్రక్చర్స్ నిర్మాణం చేయలేదని విమర్శించారు. నీటిపారుదల అధికారులు రోజువారీగా పర్యవేక్షణ చేసి రైతుల పంటలు కాపాడాలని, జూరాల చివరి ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా జూరాల ఎస్ఈ స్పందించాలని కోరారు. లేని యెడల రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



కొత్తకోట: పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో కౌన్సిలర్ సంధ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రి చూసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలన్నారు. అన్ని వర్గాల వారు బాగుపడాలంటే బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, లబ్ధిపొందిన వారు కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి, విశ్వేశ్వర్, ప్రశాంత్, బాబురెడ్డి, చింతలపల్లి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌జీ, శాంతిరాజ్, వినోద్‌కుమార్ ఉన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



పాన్‌గల్‌లో..



ఆత్మకూర్‌లో తనిఖీ చేస్తున్న ఎస్ఐ నరేందర్

పాన్‌గల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం, నగదు అక్రమ రవాణాను నివారించే క్రమంలో శనివారం మండలంలోని కొత్తపేట స్టేజీ సమీపంలో ఎస్ఎఫ్‌టీఓ పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించారు. వనపర్తి, కొల్లాపూర్ వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌టీఓ సిబ్బంది రాములు, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక గాంధీచౌక్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీలు, డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా వాహనాల్లో నగదు తరలింపు, డ్రంకెన్ డ్రైవ్, హెల్మెట్లు, ఆర్సీ, లైసెన్సులు పరిశీలించారు. ఎన్నికల నియమావళి, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. నగదుకు సంబంధించిన పూర్తి స్థాయిలో ధృవపత్రాలు ఉండాలని, పండుగ సందర్భంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఎన్నికల నియమావళిని పాటించాలని సూచించారు.

బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి చిహ్నం



వనపర్తి కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలతో కలెక్టర్ తేజస్‌నందులాల్ పవార్, ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు వెల్లివిరిసేలా శనివారం సమీకృత కలెక్టరేట్ ఆవరణలో మహిళా ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రంగురంగుల పూలతో తయారుచేసిన బతుకమ్మలకు కలెక్టర్ తేజస్ పవార్, ఎస్పీ రక్షిత కె.మూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆత్మకూర్: పట్టణంలోని భార్గవినగర్ కాలనీ, వాసవీమాత ఆలయం, నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి ఘనంగా బతుకమ్మ సంబరాలు, పల్లకీసేవ, హారతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రిరవికుమార్, కౌన్సిలర్ నాగలక్ష్మినాగేందర్‌రెడ్డి బతుకమ్మ పూజల్లో పాల్గొని మహిళలతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో స్వాతిప్రతాప్‌రెడ్డి, వైష్ణవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలో బతుకమ్మ సంబరాలను మహిళలు ఘనంగా జరుపుకొన్నారు. రంగురంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలకు పూజలను చేసి కోలాటం, బొడ్డెమ్మలు వేస్తూ బతుకమ్మ పాటలు పాడి సంతోషంగా ఆడిపాడారు.

పెబ్బేరు రూరల్: మండల కేంద్రంలోని 3వ వార్డులో శనివారం మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్వతి, అక్కల జ్యోతి పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని అప్పరాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ హిమబిందు, ఎంపీటీసీ చిట్టెమ్మ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.



పెబ్బేరులో..



అప్పరాలలో..



ఆత్మకూర్‌లో..

కొత్తతండాలో సమస్యలు పరిష్కరించండి



కమిషనర్ కు వినతిపత్రం ఇస్తున్న తండావాసులు

అమరచింత: మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని కొత్తతండాలో సమస్యలు తిష్ట వేసినా.. మున్సిపల్ పాలక మండలి, అధికారులు పరిష్కరించడం లేదని తండావాసులు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండాలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, మురుగుకాల్వలు అధ్వానంగా తయారయ్యాయని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు నాగునాయక్ తెలిపారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, ముళ్లపొదలు ఏపుగా పెరగడంతో విష పురుగుల సంచారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయని సీసీ రహదారులను నిర్మించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో తండా విలీనం అయినప్పటి నుంచి తండా అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, వెంకటేష్‌నాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కేతేపల్లిలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్: మండలంలోని కేతేపల్లికి చెందిన తలకంటి శంకరమ్మ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకొన్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్: పట్టణానికి చెందిన ప్రవీణ్‌కుమార్ ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబానికి శనివారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ప్రవీణ్‌కుమార్ ఇటీవల పెద్దగూడెం క్రాసింగ్ వద్ద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రావడంతో అక్కడే నివాసం ఉంటున్నాడు. వారం రోజుల క్రితం గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చందర్ డబుల్ బెడ్‌రూమ్ నివాస స్థలానికి వెళ్లి భార్య సుజాతకు రూ. 5వేల సాయం అందించారు. కార్యక్రమంలో నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కేశపోగు బాలస్వామి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డి బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని పంపించారు. స్థానిక నాయకులు శనివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు.

యువత రాజకీయాలను శాసించాలి



మాట్లాడుతున్న సురేష్

ఆత్మకూర్: యువత రాజకీయ పార్టీలు, పాలనను శాసించే స్థాయికి ఎదిగితేనే వారికి న్యాయం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి సురేష్ అన్నారు. శనివారం ఆత్మకూర్‌లోని వర్తకసంఘం భవనంలో ఏఐవైఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్య, వైద్యం, ఉపాధి రంగాలు పూర్తిగా నిర్వీర్యం అవ్వడంతో యువత శక్తియుక్తులు విధ్వంసమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోల్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు స్పష్టమైన హామీని ఇవ్వాలని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యువతలో ప్రగతిశీల, అభ్యుదయ, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు ఏఐవైఎఫ్ కృషి చేస్తోందన్నారు. మతతత్వంతో కేంద్ర ప్రభుత్వం, ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలకు బలికాకుండ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాబర్టు, అబ్రహం, రవీందర్, కుతుబ్, రఘు, మల్లేష్, అంజి, శ్రీను, ఇజ్రాయిల్, ఎర్రన్న, నిస్సార్, సోలు, కార్తీక్, సాయి, ఉదయ్ తదితరులు ఉన్నారు.

షోకాజ్ నోటీసులు అందజేత



సమీక్ష జరుపుతున్న జిల్లా అధికారులు

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో 2022–23 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనుల్లో నిబంధనలు అతిక్రమించిన 39 మంది ఉద్యోగులకు శనివారం జిల్లా ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మండలంలో మొత్తం రూ.5.49 కోట్ల పనులు జరగగా.. 9 రోజులుగా ఆడిట్ సిబ్బంది గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పనులపై పరిశీలన జరిపారు. వాటిపై శనివారం మండల కేంద్రంలో ఇన్‌హౌజ్ మోడల్‌లో నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రెసిడింగ్ అధికారి సైయ్యద్ సుల్తాన్, అంబుడ్స్‌మెన్ సత్యనారాయణరెడ్డి పూర్తిస్థాయి విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించలేదని నిర్ధారించి రూ.17,500 ఫైనా ల్టితో పాటు మరో రూ.16,600 రికవరీ ద్వారా డబ్బులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కతలప్ప, ఎస్ఆర్పీ శ్రీనివాసులు, ఏపీఓ శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయాన్ని సాధిద్దాం: కేవీపీఎస్



మాట్లాడుతున్న దయ్యాపు రాధాకృష్ణ

వనపర్తి టౌన్: దళితులు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు కేవీపీఎస్ పోరాడుతుందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాపు రాధాకృష్ణ అన్నారు. వనపర్తిలో రాజ్యాంగం, రిజర్వేషన్లను కాపాడుకుందాం.. సామాజిక న్యాయాన్ని సాధిద్దాం అనే అంశంపై శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత సమస్యల పరిష్కారానికి జాతీయ సమ్మేళనాన్ని హైదరాబాద్‌లో నిర్వహించామని, అందులో భాగంగా రాష్ట్ర సదస్సును సైతం నిర్వహించామని, ఆ సమ్మేళనంలో తీసుకున్న నిర్ణయాలను దళితులకు చేరవేయడానికి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చలో ఢిల్లీతో దళితుల సమస్యల పరిష్కారమవుతాయన్నారు. దళితుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతి పరమైన, చట్టపరమైన హక్కులను, అంశాలను చర్చించి, డిక్లరేషన్ రూపంలో ప్రవేశపెట్టి వాటి సాధన కోసం దళితులను చైతన్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

చిన్నంబావి: మండలంలోని బెక్కెంలో ఏర్పాటు చేసిన బీపీఎల్ క్రికెట్ పోటీలను బీఆర్ఎస్ మండల నాయకులు నవీన్‌రెడ్డి, తారాసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోట్ల రాము, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు..

పెబ్బేరు రూరల్: మండలంలోని బునాదిపురంలో బీకేఎల్ 6 కబడ్డీ పోటీలను సర్పంచ్ గోవిందమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో వనం రాములు, ఉపసర్పంచ్ శివరాజుయాదవ్, మల్లేషయాదవ్, వెంకటేష్‌సాగర్, బాలరాజు, రవి, రమేష్‌యాదవ్, నరసింహ, యువకులు పాల్గొన్నారు.